రేపు కవి సమ్మేళనం

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 6: కృష్ణవేణి కళా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 8న సాయంత్రం 6 గంటలకు వరంగల్ కొత్తవాడలోని పద్మశాళజ భవనంలో కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు వట్నాల శ్రీనివాస్, సెక్రటరీ మల్లోజు సత్యనారాయణ తెలిపారు. వివరాలకు 90108 60296, 995124 2579 సంప్రదించాలని వారు కోరారు.

'రేవూరి వ్యాఖ్యలు సరికాదు'

సంగెం, ఏప్రిల్ 6: మంద కృష్ణ మాదిగపై పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మంద రాజు డిమాండ్ చేశారు. శనివారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ మంద కృష్ణ బీజేపీకి అమ్ముడు పోయాడని మాట్లాడిన రేవూరి బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. చాతాళ్ల రమేశ్, కట్ల రాజశేఖర్, కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

కెనాల్‌లో పడి వ్యక్తి మృతి

సుబేదారి: హనుమకొండ పెద్దమ్మగడ్డలోని కాకతీయ కెనాల్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం దొరికినట్లు ఇన్‌స్పెక్టర్ సతీశ్ తెలిపారు. వివరాలకు 871268 5113, 8712685002 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ న్యాయస్థానము హనుమకొండ

I.A. No. 1440 of 2023
O.S. No. 378 of 2023

Between:-
ప్రగతి అసోసియేట్స్ Rep by its మేనేజింగ్ పార్ట్‌నర్స్ రాగిడి రవిందర్ రెడ్డి, ఏదుల మెట్రామ్‌రెడ్డి మరియు దాసరి జయేందర్ రెడ్డి మరియు ఇతరులు .. వాదులు
మరియు
ముస్లింల ప్లాట్ల ఓనర్ల అసోసియేషన్ Rep by its ప్రెసిడెంటు Md. అబ్దుల్ గఫార్ మరియు ఇతరులు ...ప్రతివాదులు

నోటీసులు & సమన్లు

To,
రెస్పాండెంటు/డిఫెండెంట్లు

No. 3) మహమ్మద్ నజీరుద్దీన్, S/o. మహమ్మద్ మహబూబ్ అలీ, వయస్సు: 70 సం.లు, వృత్తి: వ్యాపారం, H.No. 14-7-4, వరంగల్.
No. 4) అక్తర్ సుల్తానా, W/o. ముబాషిర్ అహ్మద్, వయస్సు: 65 సం.లు, వృత్తి: గృహిణి, H.No. 9-2-161, చార్‌బౌలి, వరంగల్.
No. 5) ముషీరుద్దిన్ అహ్మద్, S/o. బషీరుద్దీన్ అహ్మద్, వయస్సు: 72 సం.లు, వృత్తి: వ్యాపారం, H.No. 10-4-35/14/1, హైదరాబాద్.
No. 7) మహముదా బేగం, W/o. జమాల్ అహ్మద్, వయస్సు: 55 సం.లు, వృత్తి: గృహిణి, R/o. వల్యాపూర్ గ్రామం, భీమదేవరపల్లి మండలం, హన్మకొండ జిల్లా.
No. 8) అక్తర్ అలీ బేగ్, S/o. మీర్జా అఫ్జల్ బేగ్, వయస్సు: 80 సం.లు, వృత్తి: విశ్రాంత ఉద్యోగి, H.No.12-54, చర్కల్ గ్రామం & మండలం.
No. 9) మహమ్మద్ యాకూబ్ అలి, S/o. నాసర్ అహ్మద్, వయస్సు: 76 సం.లు, వృత్తి: విశ్రాంత ఉద్యోగి, R/o. జఫర్‌ఘడ్ గ్రామం, ఘన్‌పూర్ (స్టే) మండలం, జనగామ జిల్లా.
No. 10) సయ్యద్ షాఏర్ అలి, S/o. సయ్యద్ మహమ్మద్ హుస్సేన్, వృత్తి: విశ్రాంత ఉద్యోగి, వయస్సు: 80 సం.లు, H.No. 6-6-63, హన్మకొండ.
No. 11) మహమ్మద్ మహబూబ్ ఆలమ్, S/o. మహమ్మద్ నర్వన్, వయస్సు: 72 సం.లు, వృత్తి: విశ్రాంత ఉద్యోగి, H.No. 10-26, పర్కాల గ్రామం & మండలం.
No. 12) అమ్జాల్ మఖీన్, W/o. మీర్ మహబూబ్ అలీ, వయస్సు: 70 సం.లు, వృత్తి: గృహిణి, H.No. 4-8-37, కుమారపల్లి, హన్మకొండ.

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా! పైన తెలిపిన వాదులు పైన తెల్పిన గౌరవ న్యాయస్థానము నందు మీపై ఇంజక్షన్ దావా వేసి యున్నారు. అట్టి దావా నందు ప్రతివాదులైన మీకు గౌరవ న్యాయస్థానము నుండి ఎన్నిసార్లు నోటీసులు & సమన్లు పంపిననూ తీసుకోకుండా తిరస్కరిస్తున్నందున గౌరవ న్యాయస్థానము వారు పత్రికా ప్రకటనకు ఆదేశించినారు. కావున మీకు తెలియచేయునది ఏమనగా తేది: 19-04-2024 రోజున ఉదయం 10:30 గం.లకు మీరు స్వయంగా గాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరు కాగలరు. లేనిచో పై దావాను మీ పరోక్షమున విచారింపబడును.

// న్యాయస్థానం వారి ఆదేశాలతో.. //
Sd/- **C.VIDYA SAGAR REDDY,** Advocate,
1-7-427/1, Revenue Colony, Near Ramalayam, Hanamkonda, Warangal. Cell: 9849169060.

అసమర్థ మంత్రులు, ఎమ్మెల్యేలతో రైతులకు నష్టం

నర్సంపేట : రైతు నిరసన దీక్షకు హాజరైన బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు

- **మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**
- **నర్సంపేట, వర్ధన్నపేటలో నిరసన దీక్ష**

నర్సంపేట, ఏప్రిల్ 6 : జిల్లాలో కాంగ్రెస్ అసమర్థ మంత్రులు, ఎమ్మెల్యేలు ఎన్నికయ్యారని, వారి తీరుతో రైతాంగానికి తీవ్ర నష్టం జరుగున్నదని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం నర్సంపేటలోని సిటిజన్ ఫంక్షన్ హాల్‌లో రైతు నిరసన దీక్ష జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రులు, ఎమ్మెల్యేలు ఏనాడైనా అధికారులతో సమీక్షలు నిర్వహించారా అని ప్రశ్నించారు. యాసంగిలో పంటలకు సాగునీరు అందించేందుకు ప్రణాళిక ప్రకారం వ్యవహరించిన సందర్భం లేదన్నారు. మార్పు అంటూ ఎన్నికల్లో ప్రజలకు మాయ మాటలు చెప్పిన కాంగ్రెస్ నాయకులు గెలిచిన తర్వాత పట్టించుకోవడం లేదన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కూడా గెలిచిన తర్వాత ప్రజలను మరిచిపోయారని తెలిపారు. గత యాసంగిలో నర్సంపేటలో 1,32,500 ఎకరాల విస్తీర్ణంలో పంటలు సాగయ్యాయని, ఇప్పుడు కేవలం 90,500 ఎకరాల్లో పంటలు పండుతున్నాయన్నారు. 40 వేల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయన్నారు. ఎకరాకు రూ.25 వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో డీబీఎం 40,48,38 కాల్వల్లో సమృద్ధిగా నీరు వచ్చిందని, ఇప్పుడు నీరు పేరుకే వస్తున్నదని తెలిపారు. తానైతే గెలిచాను.. ఎవరు ఎక్కడ పోతే ఏంది అని.. మళ్లీ గెలిచేది ఏమీ లేదని ఎమ్మెల్యే దొంతి నిర్లిప్తభావంతో ఉన్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ బోనస్ పేరుతో బోగస్ మాటలను చెప్పి రైతులను మోసం చేస్తున్నదన్నారు. వరి, మక్కజొన్నకు మద్దతు ధరలు రూ.500, రూ. 330 చెల్లించడం లేదన్నారు. నియోజకవర్గంలో రూ.171 కోట్లు ఇవ్వాల్సి ఉందన్నారు. గతంలో 13 సబ్‌స్టేషన్లు ఉండేవని, తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత మరో 14సబ్‌స్టేషన్ల నిర్మించి కరెంటు కోతలు లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. మరో మూడు సబ్‌స్టేషన్లు మంజూరయ్యాయని అన్నారు. వాటి నిర్మాణం కూడా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గత ఏడాది ఉగాది పండుగ సమయంలో 292 చెరువులు గోదావరి జలాలతో మత్తళ్లు దుంకాయన్నారు. కాంగ్రెస్ పార్టీది ప్రజాపాలన కాదని, ఉన్న పనులను రద్దు చేస్తూ ముందుకు పోతున్నారని ఆరోపించారు. వంద రోజుల పాలనలో నియోజకవర్గానికి ఒక్క పని కూడా తేలేదన్నారు. రైతుబంధు డబ్బులు పెంచి ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. రైతులకు రెండు లక్షల రుణమాపీ ఎందుకు అమలు చేయలేదన్నారు. ఉపాధి కూలీలకు డబ్బులు ఇస్తామన్న హామీ ఏమైందన్నారు. కౌలు రైతులను ఆదుకుంటామని చెప్పినా ఇంతవరకు ఆ హామీని కూడా నెరవేర్చడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై గ్రామాల్లో చర్చ పెట్టాలని కోరారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ మోసాలను ఎండగట్టి బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటేసి గెలిపించాలని కోరారు.

లంగ, దొంగ హామీలను ఎండగట్టాలి..

కాంగ్రెస్ పార్టీ లంగ, దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిందని, బీఆర్ఎస్ కార్యకర్తలు ఎండగట్టాలని ఎంపీ మాలోతు కవిత అన్నారు. రైతులకు కరెంటు సరఫరాలో వేళాపాలా పాటించడం లేదన్నారు. దీనివల్ల రాత్రులు మళ్లీ మోటర్లు పెట్టేందుకు బావుల కాడికి పోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటేశామని ప్రజలు అంటున్నారని తెలిపారు. మార్పు అంటే ఇదేనా అని ప్రశ్నించారు. తాను పార్టీ మారుతున్నట్లు సోషల్ మీడియాల్లో ప్రచారం చేస్తున్నారని, పదంతులను నమ్మొద్దన్నారు. ఐపీఎల్ మ్యాచ్‌లు చూస్తూ సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు చప్పట్లు కొడుతున్నారని, అదే సమయంలో కేసీఆర్ పంటలను పరిశీలించేందుకు కరీంనగర్ జిల్లాలో తిరుగుతున్నారన్నారు. జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామి నాయక్, పట్టణాధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

నట్టేట ముంచుతున్న కాంగ్రెస్: దాస్యం

వర్ధన్నపేట: మాయమాటలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రైతాంగాన్ని నట్టేట ముంచుతున్నదని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ ధ్వజమెత్తారు. శనివారం వర్ధన్నపేటలోని అంబేద్కర్ సెంటర్‌లో రైతు దీక్షా దివస్ నిర్వహించారు. మండలాధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దాస్యం మాట్లాడుతూ.. 420 హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లోనే అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. ప్రధానంగా సమైక్య రాష్ట్రంలో ఆర్థికంగా చిక్కిపోయిన రైతులను ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ అన్ని విధాలా ఆదుకోవడంతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో పంట భూములను సస్యశ్యామలం చేశారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి సరఫరాలో పూర్తిగా విఫలం కావడం వల్లే పంటలు ఎండిపోతున్నాయన్నారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీతో పాటు రూ.500ల బోనస్ ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, లలితాయాదవ్, సుందర్‌రాజ్ యాదవ్, జడ్పీటీసీ మార్గం భిక్షపతి, నాయకులు బండి రజిని, ఏలేందర్‌రెడ్డి, మోటపోతుల మనోజ్, కొండేటి శ్రీనివాస్, చింతల యాదగిరి, జోరిక రమేశ్, భిక్షపతి, రఘు, కుమారస్వామి, రహీం పాల్గొన్నారు.

వర్ధన్నపేట : దీక్షలో పాల్గొన్న నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు

ప్రతినిధులతో మాట్లాడుతున్న కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

ల్యాండ్‌ఫిల్ గ్యాస్ ద్వారా విద్యుత్ ఉత్పత్తికి సహకారం

బల్దియా కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

వరంగల్, ఏప్రిల్ 6: ల్యాండ్‌ఫిల్ గ్యాస్ ద్వారా విద్యుత్(ఎల్ ఎఫ్‌జీ) ఉత్పత్తికి సహకారం అందిస్తామని గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే అన్నారు. శనివారం కార్పొరేషన్ కార్యాలయంలో దక్షిణ కొరియాకు చెందిన సేజింగ్ కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ల్యాండ్‌ఫిల్ గ్యాస్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి విధానాన్ని వివరించారు. వేస్ట్ టు ఎనర్జి, కార్బన్ క్రెడిట్ అంశాలలో తమ సంస్థ ప్రత్యేకత కలిగి ఉందని తెలిపారు. కొరియాలో ఇప్పటికే 13 ఎల్‌ఎఫ్‌జీ ప్రాజెక్ట్‌లను విజయవంతంగా పూర్తి చేశామన్నారు. వరంగల్‌ను అధ్యయనం చేసిన తర్వాత ప్రాజెక్ట్ ఏర్పాటు చేయడానికి ఆసక్తిగా ఉన్నామని వారు కమిషనర్‌కు తెలిపారు. అనంతరం రాంపూర్‌లోని డంపింగ్‌యార్డును కంపెనీ ప్రతినిధులు పరిశీలించారు.

పేదల గుడిసెలు తొలగింపు

కాశీబుగ్గ, ఏప్రిల్ 6: నగరంలోని 3వ డివిజన్ పైడిపల్లి శివారులోని ఎస్‌ఆర్ఎస్‌పీ భూమిలో సీపీఎం ఆధ్వర్యంలో ఇటీవల గుడిసెలు వేశారు. కాగా, ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పోలీసులు శనివారం తెల్లవారుజామున గుడిసెలు తొలగించారు. ఇంట్లోని సరుకులు, వస్తువులు నేలపాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎం నాయకుడు అక్కెనపల్లి యాదగిరి మాట్లాడుతూ.. గుడిసెలు తొలగించిన నిరు పేదలకు వెంటనే ఇందిరమ్మ ఇండ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

'పాత పద్ధతిలోనే రెన్యువల్ చేయాలి'

కాశీబుగ్గ, ఏప్రిల్ 6: జిల్లాలోని 15 సంవత్సరాలు దాటిన వాణిజ్య వాహనాల ఫిట్‌నెస్, రెన్యువల్స్‌ను హైకోర్టు తీర్పు ప్రకారం పాత పద్ధతిలోనే చేయాలని వరంగల్ జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వేముల భూపాల్ కోరారు. శనివారం హనుమకొండ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ పుప్పాల శ్రీనివాస్‌కు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి జాకీర్, జాయింట్ సెక్రటరీ హుస్సేన్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్యం

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 6: వరంగల్ మట్టెవాడలోని గోపాలస్వామి గుడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా కళాధర కూచిపూడి నృత్య క్షేత్రం కాళేశ్వరం అనూష శిష్య బృందం కూచిపూడి నృత్యం అలరించింది.

కూచిపూడి నృత్యం చేస్తున్న ఉదణ్య

చివరి ఇంటికీ తాగునీరు అందాలి: కలెక్టర్

అశోక్‌నగర్ కేజీబీవీలో సోలార్ దీపాలను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

ఖానాపురం, ఏప్రిల్ 6: ఈ వేసవిలో జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు, హ్యాబిటేషన్లలో చివరి ఇంటికీ తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. శనివారం మండలంలోని అశోక్‌నగర్‌లో మిషన్ భగీరథ తాగునీటి సరఫరాను పరిశీలించారు. చేతిపంపులు, బోర్‌వెల్స్ పనితీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. అశోక్‌నగర్ జడ్పీహెచ్‌ఎస్‌తో పాటు కేజీబీవీని తనిఖీ చేసి పనులను పరిశీలించారు. అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులతో సమావేశమై పాఠశాలల్లో చేపట్టాల్సిన మరమ్మతుల గురించి వివరించారు. ఇప్పటికే 'మన ఊరు-మన బడి'లో విద్యుత్ పనులు పూర్తయ్యాయని, మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఈవో వాసంతి, డీపీవో కల్పన, జడ్పీ సీఈవో రాంరెడ్డి, తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఎంపీడీవో భారతి, ఎంఈవో రత్నమాల, ఎంపీవో రవి, ఎస్‌వో మేనక పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పాత్ర కీలకం

గీసుగొండ/ఆత్మకూరు/దామెర: అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల్లో ఉపాధ్యాయులు పాత్ర కీలకమని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. గీసుగొండలోని ఎమ్మార్సీ కార్యాలయంలో మండలస్థాయి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎంపికపై జరిగిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలలో ప్రాథమిక మౌలిక వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో సమైక్య సంఘాల అధ్యక్షురాలు ఈ కమిటీకి అధ్యక్షురాలిగా ఉంటారని అమె తెలిపారు. హెచ్‌ఎం కన్వీనర్ వ్యవహరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో సత్యనారాయణ, ఏఈ సుధాకర్, హెచ్‌ఎంలు పాల్గొన్నారు. అలాగే, ఆత్మకూరులోని ఎంపీడీవో కార్యాలయంలోఅమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి రాజేందర్, ఎంఈవో రమాదేవి, ఏపీవో చేతన్‌కుమార్‌రెడ్డి, భానుకుమార్, లత పాల్గొన్నారు. అలాగే, దామెర మండల పరిషత్ కార్యాలయంలో కమిటీలపై జరిగిన సదస్సులో మండల ప్రత్యేక అధికారి మాధవీలత పాల్గొని హెచ్‌ఎంలు, వీవోలకు అవగాహన కల్పించారు. సమావేశంలో ఎంపీడీవో కల్పన, ఎంఈవో రమాదేవి, ఏపీఎం ఝాన్సీ, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

రంజాన్ సందర్భంగా పేదలకు రేషన్ కిట్లను అందజేస్తున్న ఉర్సు దర్గా పీఠాధిపతి నవీద్‌బాబా, జబ్బార్

పేదలకు సేవ చేయడం అభినందనీయం

కరీమాబాద్, ఏప్రిల్ 6 : పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఏటా తవక్కల్ వెల్ఫేర్ ట్రస్టు పేదలకు సేవ చేయడం అభినందనీయమని ఉర్సు దర్గా పీఠాధిపతి నవీద్‌బాబా అన్నారు. తవక్కల్ వెల్ఫేర్ ట్రస్టు చైర్మన్ ఎంఏ జబ్బార్ ఆధ్వర్యంలో శనివారం ఉర్సులోని ఘడీలో పేదలకు ఉచితంగా రేషన్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు చాంద్‌పాషా, హసన్ అలీబేగ్, మాషుఖ్, దస్తగిరి పాల్గొన్నారు.

రిమాండ్‌కు 'వసూల్ రాజాలు'

రాయపర్తి, ఏప్రిల్ 6: జర్నలిస్టుల పేరుతో ప్రభుత్వ ఉద్యోగులను వేధింపులకు గురి చేస్తున్న వసూల్ రాజాలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై వడ్డే సందీప్‌కుమార్ తెలిపారు. శనివారం పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ.. ఏవీ న్యూస్ (అనుదిన వార్త అనే ఫేడీఎఫ్ పత్రిక, యూట్యూబ్ చానల్) రిపోర్టర్లుగా చలామణి అవుతున్న కొండూరు గ్రామానికి చెందిన మహ్మద్ ఇబ్రహీం, మహబూబ్‌నగర్ గ్రామానికి చెందిన బొమ్మిడేని కోటేశ్వర్ అలియాస్ కోఠి మండలంలో విధులు నిర్వర్తిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులందరిని సమయపాలన పేరుతో వేధింపులకు గురిచేస్తున్నట్లు చెప్పారు.

మొరం టిప్పర్ బోల్తా

నెక్కొండ, ఏప్రిల్ 6: అప్పల్‌రావుపేట చెరువు సమీపంలో శనివారం మొరం టిప్పర్ బోల్తా పడింది. దీంతో కేసముద్రం-నెక్కొండ మార్గంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కాగా, మొరం తరలింపునకు అనుమతులు లేకపోవడంతో ఎక్స్‌కవేటర్ సాయంతో టిప్పర్‌ను తీసుకెళ్లారు. పోలీసులకు సమాచారం అందించకుండానే టిప్పర్ తీసుకెళ్లారని, చర్యలు తీసుకుంటామని ఎస్సై మహేందర్ తెలిపారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి రోడ్డుపై పడిన మొరాన్ని తొలగించాలని కార్యదర్శిని ఆదేశించారు.

ఆన్‌లైన్‌లోనే అటవీ అనుమతులు

హనుమకొండ, ఏప్రిల్ 6: ఆటవీ ఉత్పత్తుల రవాణా అనుమతులు ఇకపై ఆన్‌లైన్‌లో తీసుకోవచ్చని హనుమకొండ జిల్లా అటవీ శాఖాధికారి బీ లావణ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆటవీ ఉత్పత్తుల రవాణా ఆమోదం, అనుమతి పత్రాలే కాకుండా నిరభ్యంతర ధ్రువీకరణ పత్రాలను కూడా ఆన్‌లైన్ ద్వారా జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం www.ntps.nic.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనుమతులు సులభం చేసేందుకు ఈ ప్రక్రియ ప్రారంభించినట్లు ఆమె తెలిపారు.

గంజాయి వినియోగిస్తున్న ఇద్దరిపై కేసు

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 6: వరంగల్ ఇస్లామియా కళాశాల గ్రౌండ్‌లో గంజాయి తాగుతున్న వారిని శనివారం అదుపులో తీసుకున్నామని మట్టెవాడ సీఐ తుమ్మ గోపి తెలిపారు. ఉర్సు ప్రాంతానికి చెందిన రేణిగుంట్ల అరుణ్, పోచమ్మమైదాన్‌కు చెందిన జన్ను విలాస్ ఎస్సై నవీన్‌కుమార్, పెట్రోలింగ్ సిబ్బంది చూసి పారిపోతుండగా, పోలీసులు వెంబడించి పట్టుకొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

'టికెట్ కేటాయింపులో అన్యాయం'

మాట్లాడుతున్న నాయకులు

శాయంపేట, ఏప్రిల్ 6 : వరంగల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి టికెట్ కేటాయింపులో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు అన్యాయం చేసిందని దళిత సంఘాల నాయకులు అరికిల్ల దేవయ్య, మారేపల్లి క్రాంతి కుమార్ అన్నారు. శనివారం శాయంపేటలో వారు విలేకరులతో మాట్లాడారు. అత్యధిక జనాభా కలిగిన మాదిగ వర్గానికి చెందిన అభ్యర్థికి కాకుండా తక్కువ జనాభా ఉన్న ఉప కులానికి ఎంపీ టికెట్‌ను కేటాయించడం మాదిగ జాతిని అవమానించినట్లేనని అన్నారు. పార్టీలో అంకితభావంతో పనిచేస్తున్న దొమ్మటి సాంబయ్యను కాదని స్వప్రయోజనాల కోసం రోజుకో పార్టీ మారే వారికి ఎంపీ టికెట్ ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. వరంగల్ ఎంపీ టికెట్ విషయంలో కాంగ్రెస్ పునరాలోచించాలని కోరారు.

వృద్ధురాలిని గెంటేసిన కుటుంబ సభ్యులు

కరీమాబాద్, ఏప్రిల్ 6: తన ఆస్తి లాక్కుని తనను ఇంటి నుంచి గెంటేశారని ఓ వృద్ధురాలు విలపించింది. అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని కరీమాబాద్‌కు చెందిన గోనె కొమురమ్మను కుటుంబ సభ్యులు గెంటివేయడంతో శనివారం రోడ్డున పడింది. తన కుటుంబ సభ్యులే తనను ఆగం చేశారని, తనకు న్యాయం చేయాలని కోరుతూ ఆమె మిల్స్‌కాలనీ పోలీసులను ఆశ్రయించింది.

గీసుగొండలో కాంగ్రెస్‌కు షాక్

అవిశ్వాసం నెగ్గినా
కోర్టు ఆదేశాలతో ఎన్నిక వాయిదా

గీసుగొండ, ఏప్రిల్ 6: ఊకల్ సొసైటీ చైర్మన్, వైస్ చైర్మన్‌పై ఆవిశ్వాసం తీర్మానం ప్రవేశపెట్టిన కాంగ్రెస్‌కు గట్టి షాక్ తగిలింది. హైకోర్టు స్టే ఆర్డర్‌తో సొసైటీ ఎన్నికలను డీసీవో సంజీవరెడ్డి వాయిదా వేశారు. ఊకల్ సొసైటీలో మొత్తం 13 మంది డైరెక్టర్లు ఉండగా, 8 మంది బీఆర్ఎస్ తరపున, కాంగ్రెస్ నుంచి ఐదుగురే గెలుపొందారు. అప్పుడు చైర్మన్‌గా మండల వీరస్వామి, వైస్ చైర్మన్‌గా చల్లా కృష్ణారెడ్డి బీఆర్ఎస్ తరపున ఎన్నికయ్యారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతోనే పరకాల ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి, మండల నాయకులు బీఆర్ఎస్‌కు చెందిన ఐదుగురు డైరెక్టర్లను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ డైరెక్టర్లతో కలిసి శనివారం సొసైటీ సమావేశ మందిరంలో డీసీవో సంజీవరెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్, వైస్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. కాగా, సమావేశంలో బీఆర్ఎస్ సభ్యులను పోలీసులు, అధికారులు లోపలికి అనుమతించలేదు. అయితే, ఊకల్ సొసైటీ చైర్మన్, వైస్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం చెల్లద ని, ఎన్నికలను ఆపాలని ఈ నెల 3న హైకోర్టు స్టే విధించడంతో ఎన్నికలను వాయిదా వేసినట్లు డీసీవో, ఎన్నికల అధికారి సంజీవరెడ్డి తెలిపారు. 9 మంది డైరెక్టర్లు కలిసి చైర్మన్, వైస్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెడుతూ వినతి పత్రం అందించినట్లు తెలిపారు. దీంతో శనివారం సొసైటీ సభ్యులకు కోర్టు స్టేపై వివరించి ఎన్నికను వాయిదా వేసినట్లు తెలిపారు.

కొనుగోలు రాజకీయాలు చెల్లవు
- చైర్మన్ వీరస్వామి

బీఆర్ఎస్ పార్టీలో గెలిచిన డైరెక్టర్లను డబ్బులు ఎరచూపి కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనుగోలు చేయడం సిగ్గు చేటని సొసైటీ చైర్మన్ వీరస్వామి అన్నారు. సొసైటీ పరిధిలో ఉన్న రైతులు బీఆర్ఎస్‌కు అత్యధిక స్థానాలు అందించి, అధికారం ఇచ్చారన్నారు. ప్రజాస్వామ్యంలో కొనుగోలు రాజకీయాలు చెల్లవన్నారు. కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లోనే ఇలా వ్యవహరిస్తే రానున్న రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందో ప్రజలు ఆలోచించుకోవాలని కోరారు. తమకు న్యాయం జరిగే వరకూ కోర్టులో పోరాటం చేస్తామన్నారు.

నీటి సరఫరాలో ఇబ్బందులు రావొద్దు

- **కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలి**
- **ప్రత్యేక అధికారి డాక్టర్ బీ గోపి**
- **కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష**

సమావేశంలో పాల్గొన్న ప్రత్యేక అధికారి డాక్టర్ బీ గోపి

హనుమకొండ, ఏప్రిల్ 6 : వేసవిలో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకుడు, వరంగల్ ఉమ్మడి జిల్లా తాగునీటి సరఫరా ప్రత్యేకాధికారి డాక్టర్ బీ గోపి ఆదేశించారు. శనివారం హనుమకొండ కలెక్టరేట్‌లో హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో తాగునీటి సరఫరాపై ఆయా జిల్లాల అధికారులతో సమీక్షించారు. గ్రామాలు, ఆవాసాలకు తాగునీటి సరఫరాలో